Digital, tmedia.net.in
# టీ-మీడియా
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 200
సంచిక : 308
పేజీలు : 4
GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN
శుక్రవారం, జులై 24, 2026

## 24న రాష్ట్రవ్యాప్త విద్యా సంస్థల బంద్

**టి మీడియా జులై 23 , హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 24న (శుక్రవారం) పలు విద్యాసంస్థల బంద్?కు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చా యి, నీట్ పేపర్ లీకేజీ దోషులను శిక్షించడంతోపాటు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్? రాజీనామా చేయాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి : ఈ 24న జరిగే రాష్ట్రవ్యాప్త బంద్‌ను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ, పీడీఎస్‌యూ, ఏఐఎఫ్‌డీఎస్, ఏఐఎస్‌బీ, ఏఐపీఎస్‌యూ సంఘాలు ప్రకటనలో కోరాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థల నిర్వాహకులు, ఉపాధ్యాయులు సహకరించాలని విజ్ఞప్తి చేశాయి. దేశ విద్యావ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిన కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు.

4లో

# తెలంగాణ గుండెచప్పుడు సింగరేణి..



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**టి మీడియా జులై 23 , సత్తుపల్లి:** పోటీ ప్రపంచంలో సింగరేణి క్యాలరీస్ సంస్థను సమర్థవంతంగా నిర్వహిస్తూ, వ్యాపార విస్తరణ ద్వారా భవిష్యత్ తరాలకు సురక్షితంగా అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సింబొగ్గు క్వాలిటీని పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుతో పాటుగాఎనర్జీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, సింగరేణి సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్, జెన్ కో సీఎండీ హరీష్, సింగరేణి డైరెక్టర్ గౌతమ్ పోట్రూ, ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, మాలోత్ రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మీడియాతో మాట్లాడుతూలి మైనింగ్ నిర్వహణలో పాటిస్తున్న పద్ధతులు, ఎదురవుతున్న సవాళ్లు, భవిష్యత్తు ప్రణాళికలను ప్రత్యక్షంగా చూడటానికే క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు. ఓవర్ బర్డెన్ అనేది మైనింగ్ లో బయటకు తీసే మట్టి, రాతి వ్యర్థం. బొగ్గు (జశ్శుశ్రీ) అనేది సింగరేణికి ప్రధాన రాబడి తెచ్చే అత్యంత విలువైన వనరుగా ఆయన అన్నారు. కాంట్రాక్టర్లకు ఓబి తీసినా, బొగ్గు తీసినా వాల్యూమ్ ప్రకారమే బిల్లులు వస్తాయి కాబట్టి వారి దృష్టిలో రెండూ ఒక్కటే అనిపించవచ్చని, సింగరేణి యాజమాన్యానికి మాత్రం ఓవర్ బర్డెన్, బొగ్గు మధ్య ఉన్న వ్యత్యాసం చాలా స్పష్టంగా తెలిసి ఉండాలన్నారు. ఫేస్ వద్ద బ్లాస్టింగ్ జరిపి, లోడింగ్ చేసే సమయంలో బొగ్గులో ఓవర్ బర్డెన్ మట్టి, రాళ్ళు కలవకుండా చూడాలన్నారు. ప్రతీ షావల్ దగ్గర, ప్రతీ లోడింగ్ పాయింట్ దగ్గర మన అధికారులు ఉండి కంటిన్యూయస్ మానిటరింగ్ చేయాలన్నారు.



నాణ్యత లేని బొగ్గును రవాణా చేయడం వల్ల అనవసరమైన ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులు పెరగడమే కాకుండా, థర్మల్ పవర్ ప్లాంట్లలో ప్రొడక్షన్ తగ్గిపోయి ట్రిప్ అవుతాయని అన్నారు. కల్తీ లేని నాణ్యమైన బొగ్గును మాత్రమే జెన్ కోకు ఇతర కస్టమర్లకు సరఫరా చేయాలని అధికారులకు సూచనలు చేశారు.

బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గించడం ముఖ్యమని తెలిపారు. గత పదేళ్ల కాలంలో కొత్త కోల్ బ్లాక్స్ వేలంలో సింగరేణి పాల్గొనకపోవడం వల్ల చాలా అవకాశాలను కోల్పోయామని డిప్యూటీ సీఎం అన్నారు. మైనింగ్ రంగంలో సింగరేణి సంస్థకున్న అపారమైన అనుభవం, నిపుణులైన సాంకేతిక శక్తి కేవలం బొగ్గుకే పరిమితం కాకూడదన్నారు. సెమీకండక్టర్లు, చిప్ తయారీకి అవసరమైన క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ మినరల్స్ అన్వేషణ, మైనింగ్ ప్రక్రియలోకి సింగరేణి ప్రవేశించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం కిష్టారం లో నిర్మించిన క్వార్టర్ల ను డిప్యూటీ సీఎం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, సింగరేణి డైరెక్టర్లు ఎల్. వి. సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, యం. తిరుమల రావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## చెప్పుకోలేని సమస్యతో
# విద్యార్థుల అవస్థలు

### - అత్యవసరమైతే బయటకు పరుగు తీయాల్సిందే

**టి మీడియా జులై 23 , హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్రంలో ఉన్న వందల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చెప్పుకోలేని సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని స్కూళ్లలో వాష్?రూమ్? కొరత, మరికొన్నిచోట్ల నిర్వహణ లేక అత్యవసర సమయాల్లో అవస్థలు పడుతున్నారు. బాలురు బహిరంగ ప్రదేశాల్లో వెళుతూ సర్దుకుపోతున్నారు. కానీ బాలికలు చాలా అవస్థలు పడుతున్నారు. యూడైస్ గణాంకాల ప్రకారమే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు తమ అవసరాలు తీర్చుకునేందుకు వీల్లేని పరిస్థితిలో 10 నుంచి 15 శాతం పాఠశాలలుండటం పరిస్థితికి నిదర్శనం. ఉన్నచోట శుభ్రత పాటించకపోవడం, వాటి దగ్గరకు వెళ్లేందుకు సరైన దారి లేకపోవడం, కొన్నిచోట్ల తలుపులే లేకపోవడం వంటి సమస్యలున్నప్పటికీ పట్టించుకునే వారు కరవయ్యారనే ఆరోపణలున్నాయి. అనేక చోట్ల బిల్లులు రాని కారణంగా నిర్మాణాలు పూర్తి కాకపోవడం సమస్యను పెంచుతోంది.

**నిబంధనలు ఏం చెబుతున్నాయంటే?**



నిబంధనల ప్రకారం ప్రతి 40 మంది విద్యార్థులకు ఒక మరుగు దొడ్డి, ప్రతి 20 మందికి ఒక మూత్రశాల ఉండాలి. అవి బాలురు, బాలికలకు వేర్వేరుగా నిర్మించాలి. అంటే 40 మంది విద్యార్థులున్న చోట బాలురుకు ఒక టాయిలెట్?, రెండు మూత్రశాలలు, బాలికలకు అంతే సంఖ్యలో నిర్మించాల్సి ఉంటుంది. కొన్ని సంవత్సరాల క్రితం అలా నిర్మించడం వీలు కాదనే అభిప్రాయానికొచ్చిన విద్యాశాఖ, 80 మందికి ఒక టాయిలెట్?, 40 మందికి ఒక మూత్రశాల సరిపోతుందని నిర్ణయించినట్లు అధికారులు చెబుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 27 వేల పాఠశాలలు ఉండగా, వాటిల్లో సుమారు 12 వేల పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 30లోపే ఉంది. 200 కన్నా ఎక్కువ మంది విద్యార్థులున్న పాఠశాలలు ఐదు వేలకు మించి లేవు. విద్యార్థులు తగ్గుతూ వస్తున్న నేపథ్యంలో వాష్?రూం నిర్మాణంపై విద్యాశాఖ శ్రద్ధ పెట్టడం లేదనే వాదన ఉంది. ఉదాహరణకు 2025 డిసెంబరు నాటికి రాష్ట్రవ్యాప్తంగా 1,823 బాలికల టాయిలెట్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయగా, వాటిల్లో 851 పూర్తయ్యాయి. 342 పురోగతిలో ఉన్నాయి. ఇంకా 630 వాష్?రూం నిర్మాణ పనులు ప్రారంభం

4లో




## సమగ్ర వికాసమే ధ్యేయం



2లో



## బాధితురాలికి రూ.48 వేల సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేత

**టీ మీడియా,జూలై 23,సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన జోగ మల్లమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి మంజూరైన రూ.48 వేల చెక్కును కాంగ్రెస్ నాయకులు గురువారం అందజేశారు.ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందిన పేద మహిళ జోగ మల్లమ్మకు ఆర్థిక సహాయం అందేలా కాంగ్రెస్ నాయకుడు నాగండ్ల జగన్ చొరవ తీసుకుని సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేయించారు.వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ సిఫారసుతో రూ.48 వేల ఆర్థిక సహాయం మంజూరైనట్లు నాగండ్ల జగన్ తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మూడు కిషోర్,కాంగ్రెస్ నాయకుడు నాగండ్ల జగన్ కలిసి సీఎంఆర్ఎఫ్ చెక్కును మల్లమ్మకు అందజేశారు.ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకురావడానికి తమ వంతు కృషి కొనసాగుతుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అజ్మీరా ఈర్యా, సురేందర్ రెడ్డి,బాణోత్ నవీన్,కుంజా రామకృష్ణ,అజ్మీరా సుమన్,మూడు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## అరతడి పంటలు సాగు చేయాలి

**-వ్యవసాయ అధికారి ఏవో తారా దేవి**

**టీ మీడియా జూలై 23 కామేపల్లి:** ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు ఆరతడి పంటలను సాగు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి. తారాదేవి సూచించారు. గురువారం కామేపల్లి, గరిడెపల్లి, ముచెర్ల, మద్దులపల్లి, గోవింద్రాల గ్రామాల్లో రైతులకు ఆరతడి పంటలు, పంట కుంటల నిర్మాణంపై అవగాహన సదస్సులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తక్కువ నీటితో పండే మినుము, పెసర, అలసంద, నువ్వులు, ఆముదం, పొద్దుతిరుగుడు పంటలు వేసుకోవాలని కోరారు. ఉపాధి హామీ పథకం కింద 5 ఎకరాల్లోపు ఉన్న రైతులకు ప్రభుత్వం రూ.96,000 అంచనాతో ఉచితంగా పంట కుంటలు నిర్మిస్తోందని, ఆసక్తి గల రైతులు ఏఈఓ లేదా ఫీల్డ్ అసిస్టెంట్‌ను సంప్రదించాలని తెలిపారు.కామేపల్లిలో సర్పంచ్ అజ్మీరా బుల్లి అధ్యక్షతన జరిగిన సదస్సులో నీటిపారుదల శాఖ ఇంజనీర్ శ్యామ్ చెరువుల నీటి నిల్వలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు శ్రీకాంత్, జగదీశ్వర్, దీపక్ రెడ్డి, భాస్కర్, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**టీ మీడియా,జూలై 23,సింగరేణి(కారేపల్లి):** ఢిల్లీలో విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జ్,కేసుల నమోదును నిరసిస్తూ పీడీఎస్‌యూ, పీవైఎల్, పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో గురువారం కారేపల్లిలో ఆందోళన నిర్వహించారు .ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి బస్టాండ్ సెంటర్ వరకు



విద్యార్థులతో భారీ ర్యాలీ చేపట్టి,మానవహారం ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు జి. మస్తాన్,పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి వై.జానకి మాట్లాడుతూ ఉన్నత విద్యలో నెలకొన్న అవినీతి,పరీక్షల అక్రమాలు,విద్యా వ్యవస్థలో పెరుగుతున్న సమస్యలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.ఢిల్లీలో విద్యార్థులు చేపట్టిన శాంతియుత నిరసనపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు.శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కని,ఆ హక్కును అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం పోలీసు బలగాలను వినియోగించడం ఖండనీయమన్నారు.విద్యార్థుల సమస్యలకు పరిష్కారం చూపకుండా అణచివేత ధోరణి అవలంబించడం పరిస్థితిని మరింత జఠిలం చేస్తుందని హెచ్చరించారు.అరెస్టు చేసిన వారిని వెంటనే బేషరతుగా విడుదల చేసి,నమోదైన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు గాంధీ,జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్,కారేపల్లి మండల కార్యదర్శి సంజయ్,చందు,సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# పదవులు కాదుప్రజలే ముఖ్యం.

**-మాజీ ఎమ్మెల్యే : కందాల ఉపేందర్ రెడ్డి**

**టీ మీడియా ,జూలై 23 ,కూసుమంచి:**పదవులు ఎవ్వరికి, ఎప్పటికీ శాశ్వతం కాదు, సమాజములో ఓ మనిషిగా మానవతా దృక్పథంతో ఆపదలో ఉన్న వారిని, శక్తిమేర ఆదుకోవడమే నా అభిమతం అని పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి స్పష్టం చేశారు. కూసుమంచి మండలంలో వివిధ గ్రామాలలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను, అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులను ఉపేందర్ రెడ్డి గురువారం ఆయా గ్రామాలలో పరామర్శించారు. మండలంలోని జీల చెరువు గ్రామంలో బాల బోయిన సత్యం, చేగొమ్మ గ్రామంలో కుక్క సాయమ్మ, కూసుమంచి లో కందుల కోటయ్య, బండారుపల్లి కాంతయ్య, రాజుపేట బజారు లో మండవ రాములు,నంది రెడ్డి చిన్న కోటిరెడ్డి, ఈశ్వర మాదారం గ్రామంలో అమర గాని వీరస్వామి, ఎస్.కె జానీ మియా, ఇరుగు వెంకన్న, కుటుంబాలను ఆయన పరామర్శించారు. మృతి చెందిన వారి చిత్రపటాల వద్ద పుష్పాలు చల్లి, పూలమాలవేసి కందాల నివాళు లర్పించారు. మృతుల కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న కూసుమంచిలో బెల్లంకొండ నాగన్న, గుండా మోహన్ రెడ్డి, రాజుపేట గ్రామంలో తూముల నాగమ్మ లను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కందాల మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గ పరిధిలో ఎవరికి ఏ ఆపద వచ్చినా, ఏ సమయములోనైనా తనకు నేరుగా ఫోన్ చేయవచ్చని, ఆపదలో ఉన్న



వారిని ఆదుకునేందుకు తాను ముందు వరుసలో ఉంటానని బాధితులకు, ప్రజలకు కందాల ఉపేందర్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కందాల వెంట జిల్లా బీ ఆర్ ఎస్ నాయకులు వెంకటేశ్వరరావు, జరుపుల బాలాజీ, కూసుమంచి మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య, ప్రధాన కార్యదర్శి ఎం డి ఆసిఫ్, నాయకులు వడిత్య బాలకృష్ణ, బుర్ర శ్రీను, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## అప్పాయిగూడెంలో విజయవంతంగా గ్రామసభ నిర్వహణ

**టీ మీడియా,జూలై 23,సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రైతు వేదికలో గురువారం గ్రామసభను విజయవంతంగా నిర్వహించారు.గ్రామాభివృద్ధి,రైతుల సమస్యలు,వర్షాభావ పరిస్థితులపై గ్రామసభలో విస్తృతంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండు ప్రవీణ్, గ్రామ కార్యదర్శి కృష్ణవేణి, ఉప సర్పంచ్ ఎట్టి సంధ్యారాణి,వ్యవసాయ శాఖ అధికారి బట్టు అశోక్ కుమార్,విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ శ్రీశైలం,పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి,ఉద్యానవన శాఖ అధికారులు,అంగన్‌వాడీ ఉపాధ్యాయులు,ఆశా కార్యకర్తలు,వార్డు సభ్యులు,ఉపాధి హామీ పథకం మేట్ అజ్మీరా సురేష్ తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.గ్రామసభలో ఎల్‌నినో ప్రభావంపై విస్తృతంగా చర్చించారు.భవిష్యత్తులో ఏర్పడే వర్షాభావ పరిస్థితులు,వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులు,గ్రామ ప్రజలు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను అధికారులు వివరించారు.అలాగే ఇంకుడు గుంతలు,వ్యవసాయ నీటి కుంటలు, వర్షపు నీటి సంరక్షణ పనులు చేపట్టడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించడం,నీటి వనరులను సంరక్షించడం,వ్యవసాయానికి అవసరమైన నీటిని అందుబాటులో ఉంచుకోవడం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.అదేవిధంగా గ్రామ ప్రజల సమస్యలు,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు,రైతుల సమస్యలు,గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించి,వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని గ్రామసభలో నిర్ణయించారు.

## సమగ్ర వికాసమే ధ్యేయం

**-ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

**టీ మీడియా, జులై 23,దమ్మపేట :**దమ్మపేట మండలం, ప్రజా సంక్షేమం, విద్యాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి అర్హుడికి చేరేలా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. గురువారం దమ్మపేట మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించిన ఆయన వివిధ సంక్షేమ, విద్యా, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా గండుగులపల్లి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేసి, ప్రభుత్వం ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. అనంతరం గండుగులపల్లి పంచాయతీ పరిధిలోని దురదపాడు గ్రామానికి చెందిన దివంగత సున్నం ఈశ్వర్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తదుపరి నాచారం ఎంపీపీఎస్ పాఠశాలలో నిర్వహించిన తెలంగాణ ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ఉపాధ్యాయులు నిరంతరం తమ నైపుణ్యాలను, బోధనా సామర్థ్యాన్ని మెరుగుపరుచుకుంటూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, విద్యాభివృద్ధి చర్యలు, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ప్రజల సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సర్పంచులు, ఎంఈఓ, విద్యాశాఖ అధికారులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.



## రైలు పట్టాలపై నిలిచిన లారీ..

**రాకపోకలకు అంతరాయం**

**టి మీడియా జూలై 23 , పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి -- కూనారం ఆర్వోబీ వద్ద రైల్వే పట్టాలపై లారీ నిలిచిపోవడంతో కాసేపు హైటెన్షన్ నెలకొన్నది. బుధవారం రాత్రి కాల్వ శ్రీరాంపూర్ మండలం మంగపేట నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ధాన్యం లోడ్‌తో వెళ్తున్న లారీ పెద్దపల్లి -- కూనారం ఆర్వోబీ వద్దకు వచ్చింది. అయితే రైలు పట్టాల మధ్య ఎగుడు దిగుడు ఉండడం, లారీ అధిక లోడ్‌తో ఉండడం వల్ల ముందుకు కదల్లేకపోయింది.
వెంటనే రైల్వే అధికారులు అప్రమత్తమై పలు రైళ్లను నిలిపి వేశారు. స్థానికుల సాయంతో లారీని ముందుకు తోసేందుకు ప్రయత్నించగా, ఎంతకి కదల్లేదు. చివరగా క్రేన్ సాయంతో పట్టాలపై నుంచి లారీని ముందుకు తీసుకెళ్లారు. దీంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కాగా ఇటీవల పట్టాల మరమ్మతులు సరిగ్గా చేయకపోవడంతోనే ఈ ఘటన జరిగిందని స్థానికులు ఆరోపించారు.

## ఎన్నికల హామీ మేరకే బస్సు సౌకర్యం

**ప్రభుత్వ విప్ విజయరమణారావు**

**టీ మీడియా, జులై 23, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:**రెండున్నర ఏళ్ల క్రితం ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు ముప్పిరితోట గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గురువారం ముప్పిరి తోటలో డిపో మేనేజర్ కవిత తో కలిసి గోదావరిఖని నుండి ముప్పిరితోట మీదుగా గర్రెపల్లి వరకు నడిచే ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య చరిత్రలో ఎన్నో ప్రభుత్వాలు, ఎందరో పాలకులు వచ్చినప్పటికీ పెద్దపల్లిలో ఆర్టీసీ డిపో ఏర్పాటుకు ప్రయత్నించిన దాఖలాలు లేవన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి మెప్పించడం వల్లే 2024 డిసెంబర్ లో పెద్దపల్లి లో నిర్వహించిన బహిరంగ సభలో బస్సు డిపో ఏర్పాటుకు ప్రకటన చేశారని చెప్పారు. రానున్న రెండు మాసాల్లో దేవి నవరాత్రుల ఉత్సవాల్లో పెద్దపల్లిలో బస్సు డిపోను ప్రారంభం చేసుకొని నియోజకవర్గ ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలను కల్పిస్తామన్నారు. మాటతప్పే అలవాటు లేదని, ప్రజల అవసరాలను గుర్తించి నిరంతరం పనిచేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సర్పంచ్ మారం రాయమల్లు, తహసిల్దార్ యాకన్న, ఎంపీడీవో భాస్కర్ రావు, నాయకులు రామిడి వెంకట్రామిరెడ్డి,సమా రాజేశ్వర్ రెడ్డి,సంతోష్రావు, వెంకటేశ్వర రావు, దేవురాజు, లాలయ్య,పలు గ్రామాల సర్పంచులు, మహిళలు ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు






# తనిఖీ చేసిన ఇంటర్ విద్యాశాఖ అధికారి

**టీ మీడియా , జులై 23 ,ఆత్మకూర్ :**వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో గల ఇంటర్ జూనియర్ కళాశాల లను విద్యాధికారి నరేంద్ర కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనికెల్లో భాగంగా కళాశాల రికార్డులను మరియు విద్యార్థుల క్లాసు రూమ్లను తనిఖీ చేసి పాఠ్యపుస్తకాలు ,ప్రాక్టికల్స్ , కళాశాలలో వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ టు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సైదులు, అధ్యాపకులు భాగ్యవర్ధన్ రెడ్డి, టీజీ విశ్వేశ్వర్, రాఘవేంద్రరావు, ఎన్ఎస్ఎస్ యూనిట్ టు అధికారి కురుమూర్తి , కళాశాల అధ్యాపాక బృందం పాల్గొన్నది.



# విద్యార్థులపై లాఠీఛార్జ్‌కు నిరసన

**టీ మీడియా ,జులై 23, కామేపల్లి:** ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీఛార్జ్, శ్రీ రాహుల్ గాంధీ అరెస్ట్‌తో పాటు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ అరాచకాలకు నిరసనగా కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మహాత్మ గాంధీ సెంటర్‌లో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు నేతృత్వంలో జరిగిన ఈ ధర్నాలో జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ వా.ని. ఫతే మహ్మద్, కొండయిగూడెం చైర్మన్ ధనియాకుల హన్మంతరావు, స్థానిక ప్రజాప్రతినిధులు చిన్ననాయక్, రెడ్డి, సుందరంలతో పాటు ఆర్కే పురం గ్రామ శాఖ అధ్యక్షుడు శోధన పకోటయ్య, ముఖ్య నాయకులు రాందాస్ నాయక్, సీతారాములు, సుమన్ నాయక్, శివ, తిరుపతయ్య, కేశగాని శ్రీను తదితరులు పాల్గొన్నారు. బీజేపీ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్, యువజన, సేవాదళ్ మరియు మహిళా విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నినాదాలు చేశారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పోరాటం

## ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



**టీ మీడియా, జులై 23,దమ్మపేట :**దమ్మపేట మండలం, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పోటీ పరీక్షల్లో వరుసగా చోటుచేసుకుంటున్న ప్రశ్నాపత్రాల లీకేజీలకు నిరసనగా దమ్మపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొని కేంద్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీట్ సహా కేంద్ర స్థాయి పోటీ పరీక్షల్లో జరుగుతున్న ప్రశ్నాపత్రాల లీకేజీల వల్ల కోట్లాది మంది నిరుద్యోగ యువత భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజీలను వ్యతిరేకిస్తూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం, వారి గొంతును అణచివేసే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని మండిపడ్డారు. అలాగే ఈ అంశంపై నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీతో పాటు ఇతర నాయకుల అరెస్టులను ఖండిస్తూ దమ్మపేటలోని వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి నిరసన చేపట్టారు. నిజాలను అరెస్టులతో దాచలేరు. విద్యార్థుల భవిష్యత్తు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుంది అని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కక్కిరాల రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాక రమేష్, స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, టౌన్ అధ్యక్షుడు చిట్టిబాబు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిశెట్టి సత్య ప్రసాద్, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిలి జ్యోతి, మహిళా బి-బ్లాక్ అధ్యక్షురాలు సున్నం లక్ష్మి, సీనియర్ నాయకులు, సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు, సోషల్ మీడియా కన్వీనర్లు, వార్డు సభ్యులు, యువత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇన్చార్జ్ ఎంపివో రామకృష్ణకు బిఆర్ఎస్ సన్మానం

**టీ మీడియా, జూలై 23 ముదిగొండ :**ముదిగొండ గ్రామపంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రామకృష్ణ ముదిగొండ మండల ఎంపీఓ ఇన్చార్జిగా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... రామకృష్ణ ఇన్చార్జ్ హోదాగా అదనపు బాధ్యతలు స్వీకరించడం సంతోషదాయకమని, మండలంలోని పంచాయతీల అభివృద్ధికి, ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారానికి ఆయన శ్రమిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రామకృష్ణ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాజా (ముదిగొండ మండల ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులు),పునుగుల కోటేష్ యాదవ్ (బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుడు),కొమ్మూరి రమేష్ (మండల నాయకులు) అంతోటి ఉదయ్ (ముదిగొండ బిఆర్ఎస్ యూత్ నాయకులు) ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.




## అంగన్‌వాడీలదే కీలక పాత్ర

**-తహసీల్దార్ శ్రీనివాసరావు**

**టీ మీడియా, జులై 23 ,కామేపల్లి:**మానవ అక్రమ రవాణాను అరికట్టడంలో గ్రామ స్థాయిలో అంగన్‌వాడీ టీచర్లు కీలక పాత్ర పోషించాలని స్థానిక తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ దారావత్ సోమలాల్ కోరారు. ఖమ్మం జిల్లా కామేపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రెండు రోజుల అవగాహన శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, సమాజంలో మహిళలు, ఆడపిల్లలపై జరుగుతున్న అక్రమ రవాణా నేరాలపై ప్రతి ఒక్కరిలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అంగన్‌వాడీసిబ్బంది గ్రామసభలు, సమావేశాల ద్వారా ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. సీడీపీఓ ఉమ, ప్రజ్వల సంస్థ కోఆర్డినేటర్ సురేష్ కుమార్, అసిస్టెంట్ కోఆర్డినేటర్లు భూపాల్, హరీష్, సూపర్‌వైజర్లు లక్ష్మి, విజయలక్ష్మి, వరలక్ష్మి మరియు అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. లఘు చిత్రాలు, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఈ అంశంపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు.

## ప్రత్యామ్నాయ పంటలు వేసుకోండి

**టీ మీడియా, జులై 23, ఆత్మకూరు:**వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలంలోని మేడేపల్లి దేవరపల్లి గ్రామాలలో రైతుల కు రాష్ట్రంలో ఏర్పడిన వర్షాభావ పరిస్థితుల వలన వరి పంటల బదులు వర్షాధార పంటలు కందులు మినుములు పెసర్లు వేసుకోవాలని సూచించడం జరిగినది అదేవిధంగా, రైతులు తొందరపడి వరి నాట్లు వేసుకోవద్దని తెలియజేయడం జరిగినది జూరాల ప్రాజెక్టు నందు నీరు లేనందున త్రాగునీటికే కష్టంగా ఉందని రైతులకు ప్రజలకు తెలియజేయడం జరిగినది. ప్రాజెక్టులో నీరు ఉంటే కరెంటు కూడా పుష్కలంగా ఉంటుందని తెలియజేయడం జరిగినది. మేడిపల్లి గ్రామ సర్పంచ్ చిన్న రాయుడు పంచాయతీ కార్యదర్శి శిరీష,ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పాల్గొనడం జరిగినది మేడేపల్లి గ్రామంలో ప్రీ ప్రైమరీ పాఠశాలను సందర్శించరు. పాఠశాల యొక్క సమస్యలు తెలుసుకోనీ పై అధికారులకు తెలిపి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎంపీడీవో అన్నారు.



## సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్, పివైఎల్ నిరసన

**టీ మీడియా జులై 23 కామేపల్లి:** నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వి. రాకేష్ డిమాండ్ చేశారు. ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థి, యువజనులపై పోలీసులు జరిపిన లాఠీఛార్జీని నిరసిస్తూ గురువారం స్థానిక కామేపల్లి మండల కేంద్రంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్, పివైఎల్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.వి. రాకేష్ మాట్లాడుతూ, విద్యా వ్యవస్థను కాపాడుకోవడానికి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద గత 23 రోజులుగా పోరాడుతున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం అణచివేత చర్యలకు దిగడం దారుణమన్నారు. నీట్ లీకేజీ దోషులను శిక్షించాలని, ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు తగిన పరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌతమ్, మహేష్, లోకేష్, విద్య, పరిమళ, ప్రణయ్, శరణ్య తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థినులకు హెచ్‌పివి వ్యాక్సిన్

**టీ మీడియా, జులై 23, పెబ్బేరు:**వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో కేజీబీవి హాస్టల్ లో ఉన్న 14 సంవత్సరం నుండి 15 సంవత్సరంల లోపు బాలికలకు (29 మంది బాలికలకు) హెచ్ పి వి వ్యాక్సిన్ వేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ సుధారాణి ఆర్ బి ఎస్ కె డాక్టర్ టి సునీల్ కుమార్ మండల ఆరోగ్య విస్తరణ అధికారి దామోదర్ కె జి బి వి ప్రిన్సిపాల్ పద్మ లీలమ్మ హెల్త్ సూపర్వైజర్ పార్వతి హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్ ఫార్మ్ ఆఫీసర్ కుమారి ఎ ఎన్ ఎం మౌనిక నాగలక్ష్మి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## కేటీఆర్ ముందస్తు జన్మదిన వేడుకలు..

**టీ మీడియా, జూలై 23, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ 50వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ముందస్తు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. టీఎస్ టీఎస్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. చిరుమిల్ల రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. చిరుమిల్ల రాకేష్ కుమార్ మాట్లాడుతూ, కేటీఆర్ ప్రజాసేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. సమాజ సేవే కేటీఆర్ జన్మదిన వేడుకల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఢిల్లీలో నీట్ విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యను నిరసిస్తూ.. శుక్రవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నారు. అందు కోసమే కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించమన్నారు. ఈ పోరాటానికి మద్దతుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మొబిన్, మాజీ కౌన్సిలర్లు బిక్షపతి, స్వామి, ఉపసర్పంచ్ మేకల కుమార్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్రె దేవేందర్ రెడ్డి, పడాల సతీష్ గౌడ్, బింగి రాజు, మేడుదుల రాజ్ కుమార్, ఉప్పు శివ కుమార్, బోయిని మనోజ్, పెంచాల శ్రీకాంత్, కంచి నాగరాజ్, దాసరి సతీష్, ఇరుగురాల స్వామి దాస్, సాయి, వెంకటేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## మున్సిపాలిటీ కౌన్సిలర్ల కు శిక్షణ

**టీ మీడియా, జులై 23 పెబ్బేరు:**

వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ పరిధి లోని కౌన్సిలర్ లకు శిక్షణ ఈ సందర్బంగా మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా వుండే మున్సిపల్ కౌన్సిలర్ లకు శిక్షణ కార్యక్రమం అందులో భాగంగా పెబ్బేర్ మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ హైదరాబాద్ కు బయలుదేరుతున్న సందర్భంగా వారి ట్రైనింగ్ ప్రోగ్రాం శుభప్రదంగా జరగాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ సుమిత్రా ఎల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు షకీల్ రాములు యాదవ్ సునీల్ కుమార్ రెడ్డి శివ దాసరి పెద్దరాములు తదితరులు పాల్గొన్నారు.

# తెరుచుకోని పల్లె దవాఖాన

### గ్రామీణులకు అందని వైద్యం

**టీ మీడియా జులై 23 కామేపల్లి:**గ్రామీణ ప్రాంతాల నిరుపేదలకుప్రభుత్వ వైద్యం అందించాలన్న సదుద్దేశంతో పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసినప్పటికీ సత్ఫలితాలు కానరావడం లేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉప కేంద్రాల లో గతంలో ఏఎన్ఎంలు ఉండేవారు. కామేపల్లి మండలంలో కామేపల్లి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కొండాయిగూడెం, ముచ్చర్ల, పొన్నెకల్లు ఉప కేంద్రాలు ఉండేవి. ఉప కేంద్రాలుగా ఉన్న వాటిని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలుగా ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. పల్లె దవాఖానాల్లో ఏఎన్ఎం లతోపాటు రోగులకు చికిత్సలు చేసేందుకు వైద్యాధికారి హోదాలో మల్టీ లెవల్ హెల్త్ ప్రొవైడర్ (డాక్టర్ )ను ఏర్పాటు చేశారు. కామేపల్లి మండలంలో ఈ కేంద్రాలు ఎక్కడ కూడా సక్రమంగా పనిచేయడం లేదు.పల్లె దవాఖానాలు ఉదయం నుంచి సాయంత్రం వరకు రోగులకు చికిత్స చేయాలి. గురువారం , కొత్త లింగాల గ్రామంలో 11.20గంటలకు పల్లె దవాఖానకు తాళం వేసి కనిపించింది. అక్కడ డాక్టర్( మల్టీ లెవల్ హెల్త్ ప్రొవైడర్ ) తో పాటు ఏఎన్ఎంలు ఉండాల్సి ఉండగా తాళం ఉండడం గమనార్హం. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున గ్రామాలలో అంటురోగాలు ప్రబలె



అవకాశం ఉందని వైద్యాధికారులే అవగాహన కల్పిస్తుంటారు. గ్రామీణ ప్రాంతాలలోని పల్లె దవాఖానాల ద్వారా ప్రజలకు ఏదైనా జబ్బు పడితే చికిత్స చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఎంతో మంచి ఆశయంతో వాటిని ఏర్పాటు చేస్తే వాటికి తాళాలు తీసే దిక్కు లేకుండా పోతుంది. వారు సక్రమంగా హాజరవుతున్నారా లేదా అని పర్యవేక్షించాల్సిన వైద్యాధికారులు జిల్లా ఉప వైద్యాధికారి తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించడంతో ఎక్కడ పల్లె దవఖానాలు సక్రమంగా పనిచేయడం లేదు.అంటు రోగాలు ప్రబలి వైరస్ ఫీవర్ టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ తదితర వ్యాధులతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం పై నమ్మకం లేకనో ఏమో రోగం వచ్చినప్పుడు ప్రైవేట్ ఆసుపత్రులలో రోగులు కిక్కిరిసి వైద్యం కోసం లక్షలకు లక్షలు ఖర్చు పెట్టుకుంటున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పల్లె దవాఖానాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులపై జిల్లా ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు." కొత్త లింగాల" పల్లె దవాఖాన గురువారం తాళం వేసి ఉన్న విషయంపై కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ శ్రీదేవి నీ వివరణ కోరగా అక్కడ పనిచేసే మల్టీ లెవల్ హెల్త్ ప్రొవైడర్ సెలవులో ఉన్నారని, పల్లె దవాఖాన ఎప్పుడు తెరిచి ఉంచే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



## ఉపాధ్యాయులకు శిక్షణ ప్రారంభం

**టీ మీడియా,జూలై 23,సింగరేణి(కారేపల్లి):**సింగరేణి మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న సెకండరీ గ్రేడ్ టీచర్లకు గురువారం నుంచి ఆరు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది.ఈ శిక్షణ జూలై 23 నుంచి 29వ తేదీ వరకు కొనసాగనుంది.శిక్షణా కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి డి. జయరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఉపాధ్యాయులు నూతన బోధనా విధానాలను అవగాహన చేసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఈ శిక్షణలు ఉపయోగపడతాయని తెలిపారు.''ఇంటిగ్రేటెడ్ స్కూల్ లీడర్‌షిప్ ప్రోగ్రామ్ ఫర్ క్వాలిటీ లెర్నింగ్ త్రూ ట్రాన్స్‌ఫార్మేటివ్ స్కూల్ ప్రాక్టీసెస్" అంశంపై శిక్షణ నిర్వహిస్తున్నారు.విద్యార్థుల్లో అభ్యాస నైపుణ్యాలను మెరుగుపరిచే బోధనా పద్ధతులు,పాఠశాల నిర్వహణలో నూతన విధానాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తున్నారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్‌గా ఎల్.లక్ష్మణ్, ఎండి. జాకీర్ బాబా,బి. శ్రీనివాసరావు,బి.వీరన్న శిక్షణ అందించారు.సింగరేణి మండలంలోని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 24న రాష్ట్రవ్యాప్త విద్యా సంస్థల బంద్

### వెంటనే పరిష్కరించాలి

రాహుల్ గాంధీపై జరిగిన నిర్బంధ చర్యలు, విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఎన్?ఎస్?యూఐ నాయకులు పేర్కొన్నారు. విద్యార్థుల గొంతును అణచివేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని, వారి న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.పెద్ద ఎత్తున నిరసనలు : నీట్ పరీక్షా పత్రాల లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. మే నెలలో జరిగిన ఈ పరీక్షలో భారీ ఎత్తున అవకతవకలు, ప్రశ్నాపత్రాల లీకేజీ జరిగినట్లు తేలడంతో విద్యార్థులు, విపక్షాలు, సామాజిక శ్రేణులు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతున్నారు.

## చెప్పుకోలేని సమస్యతో

కాలేదు. దీనిపై స్పందించిన విద్యాశాఖ అధికారులు అవసరమైన చోట కొత్త బాత్?రూంలను నిర్మిస్తామని, అసంపూర్తిగా ఉన్న నిర్మాణ పనులను పూర్తి చేస్తామన్నారు. నిధులు ఇవ్వడానికి కేంద్రం కూడా ఆమోదం తెలిపిందని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ తెలిపారు

**211 మంది విద్యార్థులకు రెండే బాత్ రూమ్స్**

మహబూబ్‌నగర్ లోని ఈదులపూసపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 211 మంది విద్యార్థులున్నారు. ఇక్కడ బాల, బాలికలకు కలిపి కనీసం నాలుగు మూత్రశాలలు ఉన్నాయి. బాలికలకు మాత్రమే రెండు ఉండగా అవి శిథిలావస్థకు చేరుకున్నాయి. బాలురకు మాత్రం ఆరుబయటకే వెళ్లాల్సి వస్తుంది. మండలంలో ఉన్న పలు ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు – మన బడి కార్యక్రమం కింద నిర్మాణాలు చేపట్టినప్పటికీ బిల్లులు మంజూరు కాక గుత్తేదార్లు అర్ధంతరంగా నిలిపివేశారు.

**నాలుగేళ్లయినా పూర్తి కాలేదు**

వరంగల్ జిల్లాలోని ఖానాపురం అశోక్?నగర్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2021–22లో శౌచాలయాల నిర్మాణ పనులను ప్రారంభించారు. అయినప్పటికీ అవి ఇప్పటికీ పూర్తి కాలేదు. బాలురు పాఠశాల ఆవరణ బయటికి వెళుతుండగా, బాలికలు మాత్రం తమ అవసరాలు తీర్చుకోవడానికి ఇంటికి వెళ్లి వస్తున్నారు.బహిరంగ ప్రదేశాలే దిక్కు : భూపాలపల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 264 మంది విద్యార్థులున్నారు. బాలికలకు మూత్రశాలలు ఉన్నప్పటికీ చిన్నపాటి వర్షం కురిసినా వాటి ముందే నీరు మడుగులా చేరుతుండడం వల్ల అటువైపు వెళ్లలేని పరిస్థితి.

**అత్యవసరమైతే అంతే**

నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత (గ్రౌండ్) పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 865కు పెరిగింది. బాలికలకు మాత్రమే మూత్రశాలలు, మరుగుదొడ్లు ఉన్నాయి. బాలురకు లేకపోవడంతో అవసరాల కోసం బయటకు పరుగులు తీయాల్సి వస్తోంది. బీఆర్?ఎస్? ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు మన బస్తీ – మన బడి కార్యక్రమంలో భాగంగా మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మించినా నీటి వసతి, సెప్టిక్ ?ట్యాంకు ఏర్పాటు చేయకపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయి.